క్లుప్తంగా

గ్రామాభివృద్ధికి కృషి

సర్పంచ్ కలమ్మరాజు



మాలగూడలో రేషన్ పంపిణీని ప్రారంభిస్తున్న నాయకులు

కందుకూరు: గ్రామాభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తున్నామని ఆకులమైలారం సర్పంచ్ గొరిగె కలమ్మరాజు, ఎంపీటీసీ అచ్చన పద్మపాండు, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్ తెలిపారు. గురువారం మండలంలోని ఆకులమైలారం పరిధిలోని మాలగూడలో నూతనంగా రేషన్ పంపిణీని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న మాలగూడవాసులు రేషన్ తీసుకోవడానికి ఇదివరకు చాలా ఇబ్బందులు పడేవారన్నారు. ఈ విషయాన్ని మంత్రి సబితారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె చొరవతో ప్రత్యేకంగా ఇక్కడ రేషన్ ఇవ్వడం ప్రారంభించామన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నందీశ్వర్, ఉప సర్పంచ్ రాంరెడ్డి, వార్డు సభ్యులు తిరుమలమ్మ, మల్లేష్, మహేందర్, నాయకులు తిరుపతయ్య, అంజయ్య, పాండు, గొరిగె జంగయ్య, సురేష్, సురేందర్‌రెడ్డి, ప్రభాకర్, బీరప్ప, పాండు, వెంకటేష్, మల్లేష్, వెంకటేష్, మహేష్, నరసింహ, మహేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ శ్రీవాణిపై బాలాపూర్ పీఎస్‌లో ఫిర్యాదు



ఎస్‌ఐకి ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పహాడీషరీఫ్: ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మంత్రులపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న సరూర్‌నగర్ కార్పొరేటర్‌పై చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నాయకుల బృందం గురువారం బాలాపూర్ పీఎస్‌లో కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిపై ఫిర్యాదు చేశారు. గత కొన్ని రోజులుగా కార్పొరేటర్.. ముఖ్యమంత్రి, మంత్రులు కేటీఆర్, సబితారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తమ పార్టీ శ్రేణులను రెచ్చగొడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు కొంగేటి లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తిమ్మని గిరీష్, కొప్పుల రాజు, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, హరిగౌడ్, అరవింద్ గౌడ్, అశ్విన్ రెడ్డి, రిధున్ రెడ్డి, కుషున్‌రెడ్డి, శివ, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ నూతన కార్యవర్గం



ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న కార్యవర్గ సభ్యులు

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ ఆర్‌ఎన్‌రెడ్డినగర్ సాయిబాబా దేవాలయ నూతన కార్యవర్గాన్ని గురువారం స్థానిక కార్పొరేటర్ సిద్దాల బీరప్ప సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రామ్‌కిషన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా మల్లయ్య, కోశాధికారులుగా మల్లయ్య, పద్మావతి, సభ్యులుగా ప్రసాద్, కీర్తివెంకటేష్, గోలి దినేష్, సింహారెడ్డి, పద్మారెడ్డి, కిషన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఇందిరా, ఉదయశ్రీ, శేఖర్‌రావు, మనివర్ధన్‌రెడ్డిను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం సాయిబాబా ఆలయంలో ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో మమతాప్రవీణ్, అర్జున్‌రావు, కృష్ణమూర్తి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

అమీర్‌పేటలో పశువైద్య శిబిరం

మహేశ్వరం: మండల పరిధిలోని అమీర్‌పేట గ్రామంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పశువైద్య శిబిరం నిర్వహించారు. రైతులకు పలు సూచనలు అందజేయడంతో పాటు మందులు పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ రఘుమారెడ్డి, వైస్ ఎంపీపీ సునీత, నందం, పండుయాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రవీందర్‌నాయక్, ఆంజనేయులు, రాజు, కృష్ణయ్య, ఆనంద్, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

మహేశ్వరం: యువత క్రీడల్లో రాణించాలని మహేశ్వరం మండలం ఆకానపల్లి గ్రామ సర్పంచ్ ముక్కెర యాదగిరి తెలిపారు. గురువారం గ్రామంలో 4వ సీజన్ ఆకానపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గురుప్రీత్, వార్డు సభ్యులు జితేందర్, నరసింహ, గణేష్, సంతోష్, వీరేందర్, బీఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్‌చారీ, మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడు నడ్డి నర్సింహ, మండల కన్వీనర్ కట్టెల రాజశేఖర్, కందుకూరు మండల కన్వీనర్ రాయిచెట్టు అరుణ్, దయాకర్, తరుణ్ పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కానరాని రక్షణ చర్యలు

- కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లు, వేలాడుతున్న ఫ్యూజ్ బాక్సులు
- భయాందోళనలో ప్రజలు
- పట్టించుకోని విద్యుత్‌శాఖ అధికారులు



చాడీ సమీపంలో కంచెలేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎదుట..

హుడాకాంప్లెక్స్: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. ట్రాన్స్‌ఫార్మర్లకు, ఫ్యూజు బాక్సులకు రక్షణ ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్ల మూలంగా మూగజీవాలు, చిన్నారులు ప్రమాదాలబారిన పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరూర్‌నగర్ డివిజన్ చాడీ వద్ద, జూనియర్ కళాశాల ముందు ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు వేలాడుతున్నాయని, ఫ్యూజు బాక్సులకు మూతలు లేక ప్రమాదకరంగా వున్నాయి. డాక్టర్స్‌కాలనీ రోడ్ నెం-4 ఫ్యూజుబాక్స్‌కు కవరు ఏర్పాటు చేయాలని సంక్షేమ సంఘం నాయకులు విద్యుత్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. డివిజన్ పరిధిలోని ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రక్షణ ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

రక్షణ చర్యలు తీసుకోవాలి



డివిజన్ పరిధిలో కనీస రక్షణ చర్యలు లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. మూగజీవాలు ఇప్పటికే ప్రమాదాలబారిన పడ్డాయి. ఎలాంటి ప్రాణ నష్టం జరగకముందే అధికారులు స్పందించి రక్షణ చర్యలు తీసుకోవాలి.

– జహీర్, సరూర్‌నగర్



మీర్‌పేట: అవగాహన కల్పించే ఆటోను ప్రారంభిస్తున్న సీఐ మహేందర్‌రెడ్డి

పండుగకు ఊరెళ్తున్నారా..జాగ్రత్త

ప్రజలకు సీఐ మహేందర్‌రెడ్డి సూచనలు

మీర్‌పేట: సంక్రాంతి పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారు పోలీసు శాఖ వారి సూచనలను తప్పనిసరిగా పాటించాలని మీర్‌పేట పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాలనీల్లో తిరుగుతూ పండుగకు గ్రామాలకు వెళ్లే ప్రజలకు సలహాలు, సూచనలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఆటోను గురువారం స్టేషన్ ఆవరణలో సీఐ ప్రారంభించారు. విలువైన వస్తువులను, నగదును ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని, తలుపులకు సెంట్రల్ లాక్ వేయాలని సూచించారు. కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు కలిసిపిస్తే డయల్ 100కు కానీ, కంట్రోల్ రూం: 9494721100, లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని సీఐ సూచించారు. కార్యక్రమంలో డీఐ సైదులు, ఎస్ఐ ఉదయ్‌భాస్కర్, ఏఎస్ఐ తిరుపతయ్య, సిబ్బంది ఉన్నారు.

సమాచారం ఇవ్వాలి..

పహాడీషరీఫ్: సంక్రాంతి పండుగకు ఊర్లో వారు తమకు సమాచారం అందించాలని పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.కిరణ్ కుమార్ తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం ఆటోతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటిముందు తలుపులకు సెంట్రల్ లాక్ వేసి, బయటి గొళ్లెం పెట్టరాదన్నారు. ఇంటి తలుపుల ముందు చెప్పులు ఉంచాలన్నారు. ఇంటికి తాళం వేసి వెళ్లేటప్పుడు తాళం కనిపించకుండా డోర్ కర్టెన్ వేసి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఐ కాశీ విశ్వనాథ్, ఎస్సైలు అజయ్ కుమార్, నయీముద్దీన్, మధుసూదన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న తీగల కృష్ణారెడ్డి, నాయకులు

- మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి
- పెండ్యాలలో కబడ్డీ పోటీలు ప్రారంభం

మహేశ్వరం: క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురు వారం మండల పరిధిలోని పెండ్యాల ఉన్నత పాఠశాల ఆవరణలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంగోత్ రాజునాయక్, సరిత డైయిరీ ఆర్థిక సౌజన్యంతో నవభారతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 21వ కబడ్డీ ఛాలెంజ్ కప్-2023 పోటీలను తీగల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనకు కబడ్డీ ఆట అంటే ఎంతో ఇష్టమని ఇప్పటికి ఆడుతానని పేర్కొన్నారు. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పెండ్యాలలో ప్రతిసంవత్సరం రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యూత్ ఐకాన్ స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. మొత్తం 60 జట్లకుపైగా వచ్చాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘుమారెడ్డి, వైస్ ఎంపీపీ సునీతా అంధ్యనాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంగోత్ రాజునాయక్, పెండ్యాల, రామచంద్రగూడ, డబీల్‌గూడ, కల్వకోల్ గ్రామాల సర్పంచ్‌లు సంధ్య, శివ, శంకర్, థామస్‌రెడ్డి, కల్వకోల్ ఎంపీటీసీ స్వప్న, బీఆర్ఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చంద్రయ్య, జిల్లా రైతు కమిటీ సభ్యులు యాదయ్య, మండల రైతుబంధు కమిటీ అధ్యక్షుడు రాఘువేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీజంగయ్య, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరిగౌడ్, పోటీల నిర్వాహకులు, నవభారతి యూత్ అధ్యక్షుడు ప్రహ్లాద్ రెడ్డి, సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు

- పాఠశాలల్లో ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు
- పండుగ విశిష్టతను తెలిపిన ఉపాధ్యాయులు

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ గాయత్రినగర్‌లోని రవీంద్రభారతి పాఠశాలలో గురువారం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి హరిదాసులు, రైతుల వేషధారణలో ఆకట్టుకున్నారు. విద్యార్థినులు పాఠశాల ఆవరణలో ముగ్గులు వేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుముదవల్లి, డీఈ క్రాంతి, డీన్ ప్రమీల పాల్గొన్నారు.

లార్డ్స్ స్కూల్‌లో...

మీర్‌పేట, జిల్లెలగూడలోని లార్డ్స్ పాఠశాలల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు.వేడుకకు విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఉత్తమ ముగ్గులను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్స్ సతీష్‌కుమార్, కిషన్‌రావు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

కందుకూరు: మండల పరిధిలోని పులిమామిడి జిల్లా పరిషత్ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గురువారం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నిర్వాహకులు బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీవీటీ మార్కెట్‌లో..

హుడాకాంప్లెక్స్: సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పీవీటీ షాపింగ్ కాంప్లెక్స్ ఫౌండర్ కమిటీ అధ్యక్షులు భారత పురుషోత్తం అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సరూర్‌నగర్ డివిజన్ పరిధి కొత్తపేట చౌరస్తాలోని పీవీటీ కాంప్లెక్స్‌లో అధ్యక్షులు కై రంకొండ ధనుంజయ ఆధ్వర్యంలో గురువారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి వరలక్ష్మీ, ద్వితీయ, తృతీయ బహుమతులను విజయ, బి.పద్మకు పోచంపల్లి పట్టు చీరలను అందజేశారు. కార్యక్రమంలో పీవీటీ కాంప్లెక్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి మిర్యాల సోమయ్య, డైరెక్టర్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు బడుగు దానయ్య, కోశాధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.



హుడాకాంప్లెక్స్: బహుమతులు అందజేస్తున్న పురుషోత్తం



కందుకూరు: ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



జిల్లెలగూడ లార్డ్స్ స్కూల్‌లో. .

క్రిస్టియన్ మైనార్టీల అభివృద్ధికి కృషి



ఎంసీపీఏ నూతన కమిటీ సభ్యులతో మేయర్, డిప్యూటీ మేయర్

మీర్‌పేట మేయర్ దుర్గ

మీర్‌పేట: క్రిస్టియన్ మైనార్టీల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని మీర్‌పేట కార్పొరేషన్ మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి అన్నారు. ప్రశాంతిహిల్స్ కాలనీలోని షిలో వర్షిప్ సెంటర్ చర్చిలో గురువారం మీర్‌పేట చర్చస్ పాస్టర్స్ అసోసియేషన్ (యంసీపీఏ) నూతన కోర్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి మేయర్, డిప్యూటీ మేయర్‌తో పాటు సీనియర్ పాస్టర్ బిషప్ తిమోతి, ఎడ్గార్ సాతులూరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతన అధ్యక్షులుగా రెవ జి.వరప్రసాద్, ఉపాధ్యక్షులుగా పాస్టర్ ఎస్.ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ కే.ఎస్.సురేష్ బాబు, సంయుక్త కార్యదర్శిగా పాస్టర్ ఆర్.జాన్, కార్యనిర్వాహక సభ్యులుగా రెవ జి.జాన్ సీబోస్, రెవ బి.జయపాల్ న్యాయ సలహాదారులుగా గురువయ్య, విజయ్‌కుమార్ ప్రమాణస్వీకారం చేశారు. మేయర్, డిప్యూటీ మేయర్లు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో క్రిస్టియన్ మైనార్టీలకు శ్మశానవాటిక కోసం మంత్రి సబితారెడ్డి మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని, అదే విధంగా క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరికి కానుకలను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు స్నేహలత, ఆచార్య జ్ఞాన మనోహర్, శామ్యూల్, శివప్రసాద్, జి.శ్రీకాంత్, స్థానిక నాయకులు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి సబితారెడ్డి



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మంత్రి సబితారెడ్డి

కందుకూరు: ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి స్పష్టం చేశారు. మండల పరిధిలోని లేమూరు నుంచి శ్రీశైలం రహదారి అవేర్ గేట్ వరకు రూ.2.10 కోట్లతో బీటీ రహదారి నిర్మాణానికి గురువారం మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం లేమూరు జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవంలో పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కేజీ నుంచి పీజీ విద్యను అందించేలా పేద విద్యార్థులకు సకల సౌకర్యాలతో గురుకులాలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేశామన్నారు. మన ఊరు-మన బడి పథకం కింద పాఠశాలల అభివృద్ధి చేపట్టామన్నారు. సమాజంలో అందరితో పోటీపడేలా ఇంగ్లీషు మీడియాన్ని ప్రవేశపెట్టామన్నారు. విదేశాల్లో ఉన్నత విద్యను చదువుకునేలా ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షల చొప్పున స్కాలర్‌షిప్‌ను అందించి ప్రోత్సహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీఈఓ సుశీందర్‌రావు, జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, స్థానిక సర్పంచ్ జి.వరంజ్యోతి, ఉప సర్పంచ్ కొండల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ జెడ్పీటీసీ లతాబాబురావు, సర్పంచ్ భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, సురేష్, ఇందిరదేవేందర్, మాజీ సర్పంచ్ గణేష్, ప్రిన్సిపాల్ అరుంధతి, నాయకులు మేఘనాద్‌రెడ్డి, బాబురావు, దీక్షిత్‌రెడ్డి, బాలమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు: విద్యామయి జూనియర్ కళాశాలలో...



మీర్‌పేట: వేడుకలో పాల్గొన్న మేయర్ దుర్గ, కార్పొరేటర్లు, నాయకులు



మహేశ్వరం: నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తీగల, యూత్ సభ్యులు



బడంగ్‌పేట్: వివేకానందుడి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నేతలు



తుక్కుగూడ: వివేకానంద విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

వివేకానందుడు యువతకు ఆదర్శం

స్వామి వివేకానందా జయంతి వేడుకలను మహేశ్వరం నియోజకవర్గంలో గురువారం ఘనంగా నిర్వహించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా నాయకులు, ఉపాధ్యాయులు, అభిమానులు వివేకానంద విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ భవిష్యత్ తీర్చిదిద్దే శక్తి యువతరంలోనే ఉందని నమ్మి యువతను జాగురూక పరిచిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. ఆయనను యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

– సాక్షి, నెట్‌వర్క్